నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 12 2025
suryachitramagazine@gmail.com







# ప్రైవేట్ జెట్ కలిగి ఉన్న టాలీవుడ్ హీరోలు

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 12 2025




**ఫిల్మ్ ఇండస్ట్రీలో హీరోలు సినిమాల కోసం ఎంత కష్టపడతారో, ఆతరువాత వారు అంత లగ్జరీ లైఫ్ ను ఎంజాయ్ చేస్తుంటారు. సినిమాల రెమ్యునరేషన్, బ్రాండ్ ఎండోర్స్‌మెంట్స్, బిజినెస్ పెట్టుబడులతో కోట్ల రూపాయలు సంపాదించే ఈ స్టార్‌లు తమ ప్రయాణాల కోసం సొంతంగా ప్రైవేట్ జెట్‌లను కలిగి ఉన్నారు. మెగా స్టార్ చిరంజీవి, నాగార్జున, పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్, మహేష్ బాబు, అల్లు అర్జున్ లాంటి ప్రముఖుల దగ్గర విలువైన ప్రైవేట్ విమానాలు ఉన్నట్లు సమాచారం. వీటిని వారు తమ సినిమా ప్రమోషన్లు, వ్యక్తిగత ప్రయాణాలు, రాజకీయ కార్యక్రమాల కోసం ఉపయోగిస్తున్నారు. సొంత విమానాలు కలిగిన టాలీవుడ్ హీరోలలో చిరంజీవి, నాగార్జున, ప్రభాస్, మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్, అక్కినేని నాగార్జున, వెంకటేష్ వంటి వారు ఉన్నారు.**

అయితే, ఈ హీరోలందరూ విమానాలకు యజమానులు కాదని, చాలా మంది సొంతంగా విమానాలను కొనుగోలు చేయకుండా, అవసరమైనప్పుడు విమానాలను అద్దెకు తీసుకుంటారు.

# ప్రైవేట్ జెట్ కలిగి ఉన్న టాలీవుడ్ హీరోలు

## అల్లుఅర్జున్ నుంచి చిరు, నాగార్జున వరకూ...

సౌత్ నుంచి నార్త్ వరకు టాప్ హీరోస్ ఒక్కో సినిమాకు భారీగా పారితోషికం తీసుకుంటున్న సంగతి తెలిసిందే. కొన్నాళ్లుగా పాన్ ఇండియా భారీ బడ్జెట్ చిత్రాల ట్రెండ్ ఎక్కువగా సాగుతుండడంతో ఇటు స్టార్స్ సైతం తమ రెమ్యునరేషన్ పెంచేశారు. షారుఖ్, ప్రభాస్, సల్మాన్, అల్లు అర్జున్, రామ్ చరణ్, ఎన్టీఆర్.. ఇప్పుడు ఒక్కో సినిమాకు రూ.100 కోట్లకు పైగా పారితోషికం తీసుకుంటున్నారు. ఈ క్రమంలో తమ అభిమాన తారల లైఫ్ స్టైల్, సంపాదన గురించి తెలుసుకోవడానికి నెటిజన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇండస్ట్రీలోని కొందరు తారలకు సొంతంగా విమానాలు ఉన్నాయి.



### బాలీవుడ్‌లో...

బాలీవుడ్ నటులు అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్ ఇద్దరికీ ఒక్కొక్కరికి రూ.260 కోట్ల విలువైన ప్రైవేట్ జెట్‌లు ఉన్నాయి. అలాగే హీరో అజయ్ దేవగన్ కు ఆరు సీట్లు కలిగిన హాకర్ 800 ప్రైవేట్ జెట్ ఉంది. దీని విలువ రూ.85 కోట్లు. అలాగే షారుఖ్ ఖాన్ కు వివిధ సౌకర్యాలతో కూడిన ప్రైవేట్ విమానం ఉంది. ప్రియాంక చోప్రా, శిల్పా శెట్టి, సైఫ్ అలీ ఖాన్, సల్మాన్ ఖాన్ వంటి స్టార్స్ సైతం ప్రైవేట్ జెట్స్ కలిగి ఉన్నారు. ఇక సౌత్ ఇండస్ట్రీలోనూ చాలా మంది స్టార్స్ కు ప్రైవేట్ జెట్స్ ఉన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లకు ప్రైవేట్ జెట్స్ ఉన్నాయి. అంతేకాకుండా చరణ్ కు సొంతంగా ట్రూజెట్ అనే విమానయాన సంస్థ కూడా ఉంది. అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్ ల దగ్గర రూ.1,000 విలువైన ప్రైవేట్ జెట్స్ ఉన్నాయి.

అలాగే అక్కినేని నాగార్జున, నాగచైతన్య వద్ద సైతం సొంతంగా విమానం ఉంది. పవన్ కళ్యాణ్, ప్రభాస్, మహేష్ బాబు, విజయ్ దళపతి వద్ద సైతం సొంతంగా విమానాలు ఉన్నాయి.

### సొంత విమానాలు కలిగిన హీరోలు:

చిరంజీవి, నాగార్జున, ప్రభాస్, మహేష్ బాబు, ఎన్టీఆర్, అల్లు అర్జున్, వెంకటేష్.

### సాధారణంగా విమానాలను అద్దెకు తీసుకునేవారు:

చాలా మంది స్టార్ హీరోలు తమ సొంత ప్రైవేట్ జెట్ విమానాలు కలిగి ఉండరు, బదులుగా అవసరమైనప్పుడు ప్రైవేట్ విమానాలను అద్దెకు తీసుకుంటారు. ఇది సొంతంగా విమానాన్ని కొనుగోలు చేయకుండా, ప్రయాణానికి అనుకూలతను అందిస్తుంది.

### చిరంజీవి - రామ్ చరణ్

మెగాస్టార్ చిరంజీవి టాలీవుడ్‌లోని అత్యంత ధనవంతులలో ఒకరు. ఆయనకు చార్టర్డ్ విమానం ఉంది. ఇదే విమానాన్ని ఆయన కుమారుడు రామ్ చరణ్ కూడా వినియోగిస్తారు. రామ్ చరణ్ కు కూడా సొంతంగా మరో చార్టెడ్ ఫ్లైట్ ఉంది. సినిమాల ప్రమోషన్ కోసం, కుటుంబంతో కలిసి ట్రావెల్ చేయడం కోసం వీరు దీనిని ఉపయోగిస్తారు. రామ్ చరణ్ ఇటీవలే ఓ ఎయిర్ లైన్స్ స్టార్టప్ ప్రారంభించిన సంగతి తెలిసిందే. తన భార్య ఉపాసనతో కలిసి ఎన్నో సార్లు చరణ్ విదేశీ ట్రిప్పులకు వెళ్లారు.

### నాగార్జునకు ప్రత్యేకమైన ప్రైవేట్ జెట్

రీసెంట్ గా 66 వ సంవత్సరంలోకి అడుగు పెట్టాడు టాలీవుడ్ కింగ్, అక్కినేని నాగార్జున. తెలుగు సినీ పరిశ్రమలో ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ఆయన రీసెంట్ గా తమిళ ఫిల్మ్ ఇండస్ట్రీలో కూడా అడుగు పెట్టాడు. సినిమాలతో పాటు వందల కోట్ల విలువైన వ్యాపారాలు కలిగి ఉన్న నాగర్జునకు సొంతంగా ఒక ప్రైవేట్ జెట్ ఉంది. కుటుంబంతో కలిసి తరచూ ఈ విమానంలో ప్రయాణించారని సమాచారం. సినిమా షూటింగ్‌లు, సెలవుల ట్రిప్స్ కోసం ఈ విమానాన్ని వినియోగిస్తారు.

### స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్

'పుష్ప' సినిమాతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన అల్లు అర్జున్, తన సినిమా ప్రమోషన్ కోసం తన సొంత ప్రైవేట్ జెట్‌ను వినియోగించారు. అల్లు అర్జున్ ప్రయాణిస్తున్న సమయంలో నటి రష్మిక మందన్నా తీసిన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేయడం

3వ పేజీలో...

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 12 2025




2వపేజీ తరువాయి...

విశేషం. అంతే కాదు గతంలో అల్లు ఫ్యామిలీ అంతా వెకేషన్ కోసం ప్రైవేట్ జెట్ ను ఉపమోగించిన ఫోటోలు ఉన్నాయి. ఆ విమానం అల్లువారి సొంతమని సమాచారం.

## సూపర్ స్టార్ మహేష్ బాబు

టాలీవుడ్‌లో అత్యధిక రెమ్యునరేషన్ తీసుకునే నటుల్లో ఒకరైన మహేష్ బాబు కూడా సొంతంగా విమానం కలిగి ఉన్నారు. ఏడాదికి ఒక్క సినిమా చేసే మహేష్ ఎక్కువగా ఫ్యామిలీతో టైమ్ గడుపుతుంటారు. విదేశీ ప్రయాణాలు



ఎక్కువగా చేసే ఆయన కొన్నిసమయాల్లో మాత్రమే తనప్రైవేట్ జెట్ ను ఉపయోగిస్తుంటారు. అవసరమైనప్పుడు మాత్రమే ఆయన తన సొంత ప్రైవేట్ విమానంలో భార్య నమ్రత, పిల్లలతో కలిసి ప్రయాణిస్తుంటారు.

## జూనియర్ ఎన్టీఆర్ 80 కోట్ల జెట్

నందమూరి తారక రామారావు వారసుడిగా సినీ రంగంలో తనదైన ముద్ర వేసిన జూనియర్ ఎన్టీఆర్ కూడా ఒక విలువైన ప్రైవేట్ జెట్‌ను కలిగి ఉన్నారు. ఈ జెట్ విలువ దాదాపు 80 కోట్లు అని సమాచారం. హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ఈ విమానం పార్క్ చేసి ఉంటుంది. వ్యక్తిగత, వృత్తిపరమైన ప్రయాణాల కోసం ఎన్టీఆర్ దీనిని వినియోగిస్తారు.

## పవన్ కళ్యాణ్ ప్రత్యేక విమానం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినీ రంగంతో పాటు రాజకీయాల్లోనూ బిజీగా ఉన్నారు. సినిమా షూటింగ్‌లు, రాజకీయ సభలు, పర్యటనల కోసం ఆయన సొంత ప్రైవేట్ జెట్‌ను వినియోగిస్తున్నారని సమాచారం.

వీరితో పాటు యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కూడా సొంత జెట్ ను కలిగి ఉన్నారు. టాలీవుడ్ స్టార్ హీరోలు తమ విలాసవంతమైన లైఫ్ స్టైల్ ను చూపించడానికి అప్పుడప్పుడు తమ ప్రైవేట్ జెట్‌లను బయటకు తీస్తుంటారు. వీటిని వారు సినిమా, కుటుంబం, రాజకీయ అవసరాల కోసం వినియోగిస్తుంటారు.









## యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కూడా సొంత జెట్ ను కలిగి ఉన్నారు. టాలీవుడ్ స్టార్ హీరోలు తమ విలాసవంతమైన లైఫ్ స్టైల్ ను చూపించడానికి అప్పుడప్పుడు తమ ప్రైవేట్ జెట్‌లను బయటకు తీస్తుంటారు. వీటిని వారు సినిమా, కుటుంబం, రాజకీయ అవసరాల కోసం వినియోగిస్తుంటారు.

## రౌడీ బాయ్

ఇంకోవైపు రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ కూడా ఓ ప్రైవేట్ జెట్‌ని కొన్నారని టాక్. ఆయన ఇటీవల జెట్‌లో ప్రయాణించారు. ఆ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టాయి. అది విజయ్ సొంతంగా కొనుగోలు చేసిందే అని సమాచారం. మరి ఇందులోనూ నిజమెంతా అనేది తెలియాల్సి ఉంది.

## నయనతారకు

మరోవైపు సౌత్ లేడీ సూపర్ స్టార్ నయనతార కూడా ఇటీవల ఓ జెట్‌ని కొనుగోలు చేసిందట. ఇటీవల ఆమె ప్రైవేట్ జెట్‌లో ప్రయాణిస్తున్న ఫోటోలు వైరల్ అయ్యాయి. ఇటీవలే నయనతార ఆస్తులు వివరాలు వైరల్ అయ్యాయి. ఇందులో జెట్ కూడా ఉందని, దీని విలువల సుమారు ఇరవై కోట్లకుపైగానే ఉంటుందని సమాచారం.




# ఓటీటీలోకి ఏకంగా 39 సినిమాలు.. 17 మాత్రమే చాలా స్పెషల్..

**ఎప్పుడెప్పుడూ వారం మొదలవుతుందా.. ఎలాంటి కొత్త కథలు ఓటీటీలోకి వస్తున్నాయా? అని ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు సినీప్రేమికులు. వారందరినీ మెప్పించేందుకు ఓటీటీలు కూడా సీటు అంచున కూర్చోబెట్టే సిరీస్‌లు, సస్పెన్స్‌తో థ్రిల్ పంచే సినిమాలతో సిద్ధంగా ఉన్నాయి.**

ఓటీటీలోకి ఈ వారం ఏకంగా 39 సినిమాలు డిజిటల్ స్ట్రీమింగ్‌కు రానున్నాయి. వాటిలో చూసేందుకు చాలా స్పెషల్‌గా 17 సినిమాలు మాత్రమే ఉంటే అందులోనూ తెలుగు భాషలో ఇంట్రెస్టింగ్‌గా కేవలం 5 మాత్రమే ఓటీటీ రిలీజ్ అవనున్నాయి. ఇలా ఈ వారం (సెప్టెంబర్ 8 నుంచి 14 వరకు) ఏకంగా 39 సినిమాలు ఓటీటీ స్ట్రీమింగ్ కానున్నాయి. వీటిలో రజనీకాంత్, నాగార్జునల కూలీ, తమన్నా డూ యూ వాన్నా పార్ట్‌నర్, డిటెక్టివ్ ఉజ్వలన్, బకాసుర రెస్టారెంట్, ది గర్ల్‌ఫ్రెండ్, భూత్‌తెరికి, ది రిట్యూవల్, మీషా, రాంబో ఇన్ లవ్, సు ఫ్రమ్ సో స్పెషల్‌గా ఉన్నాయి.

స్పెషల్ అండ్ ఇంట్రెస్టింగ్ . వీటితోపాటు టెంపెస్ట్, తెట్ట, సయారా, ది డెడ్ గర్ల్స్, కిస్ ఆర్ డై, జెన్ వీ సీజన్ 2, హర్ మదర్ కిల్లర్స్ సీజన్ 2తో కలిపి 17 చూసేందుకు చాలా స్పెషల్‌గా ఉన్నాయి. వీటిలో తెలుగులో ఇంట్రెస్టింగ్‌గా కేవలం ఐదు మాత్రమే ఓటీటీ రిలీజ్ అవనున్నాయి.

హారర్, క్రైమ్, కామెడీ, రొమాంటిక్ జోనర్లలోని ఆ ఓటీటీ సినిమాలు ఏంటో చూసేద్దాం.

**అమెజాన్ ప్రైమ్ ఓటీటీ**

బకాసుర రెస్టారెంట్ (తెలుగు హారర్ కామెడీ చిత్రం)- సెప్టెంబర్ 08
హెల్లువా బాస్ సీజన్ 1 అండ్ 2 (ఇంగ్లీష్ యానిమేషన్ సైన్స్ ఫిక్షన్ హారర్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 10
ది గర్ల్‌ఫ్రెండ్ (ఇంగ్లీష్ రొమాంటిక్ సైకలాజికల్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 10
వెన్ ఫాల్ ఈజ్ కమింగ్ (ఫ్రెంచ్ డార్క్ కామెడీ థ్రిల్లర్ సినిమా)- సెప్టెంబర్ 10
కూలీ (తెలుగు డబ్బింగ్ యాక్షన్ థ్రిల్లర్ సినిమా)- సెప్టెంబరు 11
డూ యూ వాన్నా పార్ట్‌నర్ (హిందీ కామెడీ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12
ఎవ్రీ మినిట్ కౌంట్స్ సీజన్ 2 (మెక్సికన్ హిస్టారికల్ ఫిక్షన్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12
ల్యారీ ద కేబుల్ గాయ్ (ఇంగ్లీష్ కామెడీ మూవీ)- సెప్టెంబర్ 12
జెన్ వీ సీజన్ 2 (ఇంగ్లీష్ సైన్స్ ఫిక్షన్ కామెడీ అడ్వెంచర్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12

**నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ**

డాక్టర్ సూస్ రెడ్ ఫిష్, బ్లూ ఫిష్ (ఇంగ్లీష్ యానిమేషన్ కామెడీ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 08
హర్ మదర్ కిల్లర్స్ సీజన్ 2 (ఇంగ్లీష్ పొలిటికల్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 8
కిస్ ఆర్ డై (జపనీస్ కామెడీ రొమాంటిక్ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 09
అకా చార్లీ షీన్ (ఇంగ్లీష్ డాక్యుమెంటరీ చిత్రం)- సెప్టెంబర్ 10
ది డెడ్ గర్ల్స్ (ఇంగ్లీష్ క్రైమ్ థ్రిల్లర్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 10
లవ్ ఈజ్ బ్లైండ్: బ్రెజిల్ సీజన్ 5 (ఇంగ్లీష్ రొమాంటిక్ రియాలిటీ షో)- సెప్టెంబర్ 10
లవ్ ఈజ్ బ్లైండ్: ఫ్లాన్స్ (ఇంగ్లీష్ రియాలిటీ టీవీ షో)- సెప్టెంబర్ 10
కాంట్రబిడ అకాడమీ (ఫిలిప్పినో కామెడీ డ్రామా ఫిల్మ్)- సెప్టెంబర్ 11
బ్యూటీ ఇన్ బ్లాక్ సీజన్ 2 (ఇంగ్లీష్ సస్పెన్స్ థ్రిల్లర్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 11
వూల్ఫ్ కింగ్ సీజన్ 2 (ఇంగ్లీష్ యానిమేషన్ ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 11
డైరీ ఆఫ్ ఏ డిచ్‌డ్ గర్ల్ (స్వీడిష్ రొమాంటిక్ థ్రిల్లర్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 11
టైలర్ పెర్రీస్ బ్యూటి ఇన్ బ్లాక్ సీజన్ 2 (ఇంగ్లీష్ ఎల్‌జీబీటీక్యూ రియాలిటీ షో)- సెప్టెంబర్ 11
సయారా (హిందీ మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా సినిమా)- సెప?టంబరు 12 (రూమర్ డేట్)
మేల్‌డిక్షన్స్ (ఇంగ్లీష్ పొలిటికల్ క్రైమ్ థ్రిల్లర్ డ్రామా చిత్రం)- సెప్టెంబర్ 12
రాటు రాటు క్వీన్స్: ది సిరీస్ (ఇంగ్లీష్ కామెడీ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12
యూ అండ్ ఎవ్రీథింగ్ ఎల్స్ (కొరియన్ రొమాంటిక్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12
ది రాంగ్ పారిస్ (ఇంగ్లీష్ రొమాంటిక్ కామెడీ సినిమా)- సెప్టెంబర్ 12

**కల కోసం ఎంత దూరమైనా..!**
ఓ మహిళ పారిస్ ప్రయాణం చుట్టూ తిరిగే కథనంతో రూపొందిన సినిమా 'ది రాంగ్ పారిస్'. జనీస్ డామియన్ దర్శకత్వం వహించారు. మిరాండా కాస్గ్రోవ్, పియర్సన్ ఫోడే నటించారు. 'నా కలను నెరవేర్చుకోవడం కోసం ఎంత దూరమైన వెళ్తా ఎన్ని సవాళ్లైనా ఎదుర్కొంటా' అంటూ ఇటీవలే విడుదలైన ఈ సినిమా ట్రైలర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఇప్పుడీ రొమాంటిక్ కామెడీ డ్రామా నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రేక్షకుల్ని అలరించడానికి సిద్ధమైంది.

బ్యూటీ అండ్ ది బెస్టర్ (ఇంగ్లీష్ డాక్యుమెంటరీ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12
మెటీరియలిస్ట్స్ (ఇంగ్లీష్ రొమాంటిక్ కామెడీ చిత్రం)- సెప్టెంబర్ 13

**జియో హాట్‌స్టార్ ఓటీటీ**

టాస్క్ (అమెరికన్ క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 08
సు ఫ్రమ్ సో (తెలుగు డబ్బింగ్ కన్నడ హారర్ కామెడీ థ్రిల్లర్ చిత్రం)- సెప్టెంబర్ 09
ఓన్లీ మర్డర్స్ ఇన్ ద బిల్డింగ్ సీజన్ 5 (ఇంగ్లీష్ క్రైమ్ మిస్టరీ కామెడీ థ్రిల్లర్ వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 09
టెంపెస్ట్ (కొరియన్ పొలిటికల్ థ్రిల్లర్ డ్రామా చిత్రం)- సెప్టెంబర్ 10
రాంబో ఇన్ లవ్ (తెలుగు రొమాంటిక్ కామెడీ డ్రామా వెబ్ సిరీస్)- సెప్టెంబర్ 12
సన్ నెక్స్ట్ ఓటీటీ
మీషా (మలయాళ సస్పెన్స్ యాక్షన్ సర్వైవల్ డ్రామా సినిమా)- సెప్టెంబర్ 12
బకాసుర రెస్టారెంట్ (తెలుగు హారర్ కామెడీ మూవీ)- సెప్టెంబర్ 12

**లయన్స్ గేట్ ప్లే ఓటీటీ**

డిటెక్టివ్ ఉజ్వలన్ (తెలుగు డబ్బింగ్ మలయాళం మిస్టరీ థ్రిల్లర్ కామెడీ సినిమా)- సెప్టెంబర్ 12
ది రిట్యూవల్ (ఇంగ్లీష్ హారర్ థ్రిల్లర్ మూవీ)- సెప్టెంబర్ 12
లాయియే జే యారియన్ (పంజాబీ రొమాంటిక్ కామెడీ డ్రామా చిత్రం)- చౌపల్ ఓటీటీ- సెప్టెంబర్ 11
తెట్ట (మలయాళం అడ్వెంచర్ థ్రిల్లర్ డ్రామా సినిమా)- మనోరమ మ్యాక్స్ ఓటీటీ- సెప్టెంబర్ 11
భూత్‌తెరికి (బెంగాలీ హారర్ కామెడీ వెబ్ సిరీస్)- హొయ్‌చోయ్ ఓటీటీ- సెప్టెంబర్ 12

**దేవాతో ఆటలా..**

'కూలీ'గా ఇటీవలే థియేటర్లలో సందడి చేశారు రజనీకాంత్. ఆయన ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమాకు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహించారు. నాగార్జున, శ్రుతిహాసన్, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. "ఈ దేవా గురించి తెలిసి కూడా.. ఆటలు ఆడతావా" అంటూ ఇందులో దేవా పాత్రలో అదరగొట్టారు రజనీకాంత్. ఇప్పుడీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం గురువారం అమెజాన్ ప్రైమ్ వేదికగా మరోసారి అలరించనుంది.

**కల కోసం ఎంత దూరమైనా..!**
ఓ మహిళ పారిస్ ప్రయాణం చుట్టూ తిరిగే కథనంతో రూపొందిన సినిమా 'ది రాంగ్ పారిస్'. జనీస్ డామియన్ దర్శకత్వం వహించారు. మిరాండా కాస్గ్రోవ్, పియర్సన్ ఫోడే నటించారు. 'నా కలను నెరవేర్చుకోవడం కోసం ఎంత దూరమైన వెళ్తా ఎన్ని సవాళ్లైనా ఎదుర్కొంటా' అంటూ ఇటీవలే విడుదలైన ఈ సినిమా ట్రైలర్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. ఇప్పుడీ రొమాంటిక్ కామెడీ డ్రామా నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రేక్షకుల్ని అలరించడానికి సిద్ధమైంది.

**ర్యాంబో ఇన్ సుకన్య**

ప్రేమించిన అమ్మాయి కాదంటేనే తట్టుకోలేరు చాలా మంది యువకులు. మరి అనుకోకుండా ఆమె దగ్గరే పనిచేయాల్సి వస్తే.. ఆ ప్రేమికుడి పరిస్థితి ఎలా ఉంటుంది. ఆ యువకుణ్ని తన ప్రియురాలు ఎలా ఆడుకుంది అనే కథాంశం ఆధారంగా రూపొందిన సిరీస్ 'ర్యాంబో ఇన్ లవ్'. అజిత్ రెడ్డి దర్శకత్వం వహించారు. అభినవ్ మణికంఠ, పాయల్ చెంగప్ప, కావ్య ప్రధాన పాత్రల్లో నటించారు. రాంబాబు, సుకన్య అనే ఇద్దరు ప్రేమికుల చుట్టూ ఈ సిరీస్ తిరుగుతుంది. మరి రాంబాబుతో సుకన్య ఆట ఎలా ఉందో తెలుసుకోవాలంటే శుక్రవారం జియోహాట్‌స్టార్‌లో రాబోతున్న ఈ సిరీస్ చూడాల్సిందే.

బాలీవుడ్‌లో ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాల్లో రెండో స్థానంలో నిలిచిన సయ్యారా మూవీ ఓటీటీలోకి వచ్చేస్తోంది. రెండు నెలలుగా ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఫ్యాన్స్ కల నెరవేరబోతోంది. కేవలం రూ.50 కోట్ల బడ్జెట్ తో తీస్తే ఏకంగా రూ.577 కోట్లు వసూలు చేసి సంచలనం సృష్టించిన ఈ మూవీ ఓటీటీలో ఇంకెన్ని సంచనాలు సృష్టిస్తుందో చూడాలి. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు మోహిత్ సూరి డైరెక్ట్ చేసిన సయ్యారా మూవీ ఈ శుక్రవారం (సెప్టెంబర్ 12) ఓటీటీలోకి అడుగుపెడుతోంది. నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమాను స్ట్రీమింగ్ చేయబోతోంది. పెద్దగా అంచనాలు లేకుండా రిలీజై సంచలన విజయం సాధించిన ఈ సినిమా జులై 18న థియేటర్లలో రిలీజైంది.సుమారు రెండు నెలల తర్వాత ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్ కు సిద్ధమైంది. 50 రోజులకుపైగా థియేటర్లలో విజయవంతంగా ఆడిన ఈ సినిమాపై ఓటీటీలో మరింత భారీ అంచనాలు ఉన్నాయి. వచ్చీ రాగానే ఈ సినిమా సంచలనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది.

సయ్యారా మూవీ గురించి..

ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాను డైరెక్ట్ చేశాడు. కొత్త నటీనటులైన అహాన్ పాండే, అనీత్ పడ్డా ఇందులో నటించారు. ఓ సింగర్, లిరిసిస్ట్ మధ్య సాగే లవ్ స్టోరీయే ఈ మూవీ. కృష్ణ కపూర్, వాణి అనే లవర్స్ చుట్టూ తిరుగుతుంది. కథలో పెద్దగా కొత్తదనం లేకపోయినా నటీనటుల నటన, మ్యూజిక్, సెకండాఫ్ లో ఎమోషనల్ సీన్స్ తో ఈ సయ్యారా మూవీ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది.ముఖ్యంగా సయ్యారా టైటిల్ సాంగ్ ఇప్పటికీ దేశాన్ని ఊపేస్తోంది. యువతను ఈ పాట బాగా ఆకట్టుకుంది. కేవలం రూ.50 కోట్ల బడ్జెట్ తో ఈ మూవీని తెరకెక్కించగా.. ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ దగ్గర రూ.577 కోట్లు వసూలు చేసింది. ఈ ఏడాది విక్కీ కౌశల్ ఛావా మూవీ తర్వాత అత్యధిక వసూళ్లు సాధించిన హిందీ సినిమాగా నిలిచింది. మరి ఈ సినిమాకు ఇప్పుడు నెట్‌ఫ్లిక్స్ లో ఎలాంటి రెస్పాన్స్ వస్తుందో చూడాలి.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





## బిగ్ బాస్ ఓటింగ్ టాప్‌లో సీరియల్ హీరోయిన్.. అట్టడుగున కొరియోగ్రాఫర్.. మొదటి వారం ఎలిమినేషన్‌కి దగ్గరిగా ఆ ఇద్దరు!

బిగ్‌బాస్ తెలుగు 9 రియాలిటీ షో గ్రాండ్‌గా సెప్టెంబర్ 7న ప్రారంభమైంది. బిగ్ బాస్ 9 తెలుగు హౌజ్‌లోకి 9 మంది సెలబ్రిటీలు, ఆరుగురు కామనర్స్‌తో కలిపి మొత్తంగా 15 మంది ఇంటి సభ్యులుగా అడుగుపెట్టారు. వీరిలో సెలబ్రిటీలుగా తనూజ గౌడ (తనూజ పుట్టస్వామి), ఫ్లోరా సైని, ఇమ్మాన్యుయెల్, భరణి శంకర్, రీతూ చౌదరి, రాము రాథోడ్, సంజన గల్రాని, శ్రేష్టి వర్మ, సుమన్ శెట్టి ఉన్నారు.




### అగ్ని పరీక్ష ద్వారా

అలాగే, బిగ్ బాస్ తెలుగు 9 అగ్ని పరీక్ష ద్వారా ఆరుగురు సెలెక్ట్ అయ్యారు. వారిలో హరిష్ హరిత, సోల్జర్ కల్యాణ్ పడాల, డిమోన్ పవన్, శ్రీజ దమ్ము, ప్రియా శెట్టి, మర్యాద మనీష్ ఉన్నారు. ఇక మొదటి వారం వీరందరికి నామినేషన్స్ ప్రక్రియ నిర్వహించారు. పేరుకు మొదటి వారం అయిన బాగానే వాడీ వేడీగా బిగ్ బాస్ తెలుగు 9 ఫస్ట్ వీక్ నామినేషన్స్ జరిగాయి.

అయితే, ఈ నామినేషన్స్‌ను కేవలం సెలబ్రిటీల్లో మాత్రమే చేయాలని బిగ్ బాస్ రూల్ పెట్టాడు. సెలబ్రిటీలు టెనెంట్స్‌గా, కామనర్స్ ఓనర్స్‌గా ఉంటున్న విషయం తెలిసిందే. కాబట్టి, ఎవరు సరిగా పని చేయట్లేదో, రెంట్ లేని టెనెంట్‌గా ఉండే అర్హత ఎవరికి లేదో చెబుతూ నామినేట్ చేయాల్సిందిగా బిగ్ బాస్ తెలిపాడు. దాంతో సెలబ్రిటీల్లో 8 మంది నామినేట్ అయ్యారు.

### బిగ్ బాస్ తెలుగు 9 నామినేషన్స్

తర్వాత కొన్ని ట్విస్టులతో కామనర్స్ నుంచి డిమోన్ పవన్ మొదటి వారం నామినేట్ అయ్యాడు. అలా మొత్తంగా బిగ్ బాస్ 9 తెలుగు మొదటి వారం 9 మంది నామినేట్ అయ్యారు. వీరికి ఓటింగ్ పోల్స్ ఓపెన్ అయ్యాయి. సెప్టెంబర్ 10న నామినేషన్స్ అనంతరం బిగ్ బాస్ తెలుగు 9 మొదటి వారం ఓటింగ్ ప్రక్రియ స్టార్ట్ అయింది.



ఈ ఓటింగ్‌లో ముద్ద మందారం సీరియల్ హీరోయిన్ తనూజ గౌడ టాప్ 1లో దూసుకుపోతోంది. తనూజకు 5,727 ఓట్లతో 23.57 శాతం ఓటింగ్ నమోదు అయింది. ఆమె తర్వాత సైలెంట్‌గా ఉంటున్న కమెడియన్ సుమన్ శెట్టి రెండో స్థానంలో దూసుకుపోతున్నాడు. సుమన్‌కు 5,290 ఓట్లతో 21.77 శాతం ఓటింగ్ పడింది.

### వరుస ఓటింగ్ స్థానాలు

అలాగే, వరుసగా మూడో స్థానంలో ఇమ్మాన్యుయెల్ 16.83 శాతం (4,090 ఓట్లు), 4వ ప్లేసులో డీమోన్ పవన్ 10.18 శాతం (2,474 ఓట్లు), ఐదో స్థానంలో సంజన గల్రాని 8.6 శాతం (2,089 ఓట్లు), 6వ ప్లేసులో రాము రాథోడ్ 7.35 శాతం (1,786 ఓట్లు), 7వ స్థానంలో రీతూ చౌదరి 6.66 శాతం (1,619 ఓట్లు) ఓటింగ్ నమోదు అయింది.

ఇక చివరి రెండు స్థానాల్లో హీరోయిన్ ఫ్లోరా సైనీ, కొరియోగ్రాఫర్ శ్రేష్టి వర్మ ఉన్నారు. ఫ్లోరా 2.89 శాతం ఓటింగ్, 701 ఓట్లతో 8వ స్థానం దక్కించుకోగా, శ్రేష్టి 2.14 శాతం ఓటింగ్, 519 ఓట్లతో అట్టడుగున 9వ ప్లేసులో నిలిచింది. అంటే, మొదటి వారం ఎలిమినేషన్‌కు దగ్గరిగా ఫ్లోరా, శ్రేష్టి ఇద్దరు ఉన్నారు.

### ఒకరు ఎలిమినేట్

ఈ వారం పూర్తయ్యేసరికి ఇలాగే ఓటింగ్ కొనసాగితే వీరిలో ఒకరు ఎలిమినేట్ అయ్యే అవకాశం ఉంది. లేదా పర్ఫామెన్స్ బాగుండి ఓట్లు పడితే ఓటింగ్ మారే ఛాన్స్ కూడా ఉంది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 12 2025







# బర్త్‌డే స్పెషల్

ఈ టాలీవుడ్ హీరోయిన్ మూడు తరాల హీరోల సరసన నటించింది. కెరీర్‌లో ఎన్నో హిట్స్, బ్లాక్‌బస్టర్ హిట్స్ కొట్టింది. తెలుగులోనే కాదు తమిళం, కన్నడం, బాలీవుడ్ ఇండస్ట్రీలలోనూ నటించింది. మరి ఆ హీరోయిన్ ఎవరో ఇప్పుడు తెలుసుకుందామా.. వివరాలు ఇలా ఉన్నాయ్. టైటిల్ చూసి షాక్ అవ్వకండి. సెప్టెంబర్ 15న రమ్యకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఆమె గురించి తెలుసుకుందాం... ఆ నటి మరెవరో కాదు.. టాలీవుడ్ సీనియర్ హీరోయిన్ రమ్యకృష్ణ. అందంతోనే కాదు తన నటనతోనూ ఎంతోమంది ఫ్యాన్స్‌ను సొంతం చేసుకుంది. తన సినీ కెరీర్‌లో అనేక హిట్, బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో నటించింది. తెలుగు, కన్నడ, తమిళం.. అలాగే హిందీ చిత్రాల్లో చేసింది. అన్ని ఇండస్ట్రీలలోనూ టాప్ హీరోల సరసన చేసింది. ఈమె బాలీవుడ్‌తో పాటు దక్షిణాదిలో కూడా తన నటనతో అలరించింది. ఆమె మూడు తరాల నటులతో కలిసి పని చేసింది. చిరంజీవి, నాగార్జున, బాలయ్య, వెంకటేష్, మోహన్ బాబు, రాజేంద్ర ప్రసాద్‌లతో కలిసి పనిచేసింది. మూడు తరాల హీరోలతో కలిసి పనిచేసిన ఆమె.. అక్కినేని హీరోలైన అక్కినేని నాగేశ్వరరావు నుంచి అక్కినేని అఖిల్ వరకు అందరితోనూ నటించింది. 1984లో 'కంచు కాగడ' సినిమాతో రమ్యకృష్ణ తెలుగులోకి ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో హిట్స్ అందుకున్న ఆమె.. ఆ తర్వాత బాలీవుడ్‌లోనూ నటించింది. ఫిరోజ్ ఖాన్ హీరోగా వచ్చిన 'దయావన్' అనే క్రైమ్ సినిమాలో నటించిన ఆమె.. పెద్ద బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టింది. ఇక 1993లో జాకీ ష్రాఫ్, మాధురీ దీక్షిత్, సంజయ్‌దత్‌లతో కలిసి రమ్యకృష్ణ నటించిన 'ఖల్నాయక్' చిత్రం పెద్ద హిట్ అయింది.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 12 2025





# బర్త్‌డే స్పెషల్



శ్రియా శరన్ సౌత్ సినీ ఇండస్ట్రీలో అగ్ర హీరోయిన్ గా తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అంతేకాదు బాలీవుడ్ చిత్ర పరిశ్రమలో కూడా ఆమె కంటూ సెపరేట్ ఐడెండిటీ ఏర్పరుచుకుంది. సినీ ఇండస్ట్రీలో దాదాపు 20 యేళ్ళుగా తనదైన గ్లామర్‌తో ప్రేక్షకులను అట్రాక్ట్ చేస్తూనే ఉంది. ఓ బిడ్డకు తల్లైనా తన మాతృత్వాన్ని ఆస్వాదిస్తూనే అందాల ప్రదర్శనలో ఎక్కడా తగ్గడం లేదు. తాజాగా సంప్రదాయ కట్టుబొట్టులో కనిపించి అభిమానులను కనువిందు చేసింది. శ్రియా శరన్ వయసు 40 దాటినా.. ఓ బిడ్డకు తల్లైనా ఇప్పటికీ అదే సోయగంతో కుర్ర హీరోయిన్లు కుళ్లుకునేలా అలరించడం అంటే మాములు విషయం కాదు.
సెప్టెంబర్ 11న శ్రియ పుట్టినరోజు సందర్భంగా ఆమె గురించి తెలుసుకుందాం... శ్రావణ మాసం సందర్భంగా సంప్రదాయ చీరకట్టు, నగలతో కనిపించి వావ్ అనిపించింది. సామాజిక మాధ్యమాల్లో చాలా యాక్టివ్‌గా ఉండే శ్రియ.. ఎప్పటికపుడు తనకు సంబంధించిన విషయాలను ఫ్యాన్స్‌తో షేర్ చేసుకుంటూ వాళ్లకు చేరువగా ఉంటుంది. ఓ వైపు తల్లిగా మాతృత్వాన్ని ఆస్వాదిస్తూనే అదే రీతిలో ఘాటు ఫోజులతో ఆడియన్స్ మతులు పోగోట్టడం శ్రియ మార్క్ స్టైల్ అని చెప్పాలి. అందరికీ వయసుతో పాటు అందం తగ్గిపోతూ ఉంటుంది. కానీ శ్రియ అందుకు మినహాయింపు అని చెప్పాలి. అంతేకాదు వయసు 40 ప్లస్ అయినా.. అందాల ఆరబోతలో తన ఏజ్ పాతిక దగ్గరే ఆగిపోయినట్టు ఉందని ఆమె అభిమానులు చెప్పుకుంటారు. ఇండస్ట్రీలో అడుగుపెట్టి 20 ఏళ్ళు దాటినా కొందరు హీరోయిన్ వారి గ్లామర్ తో మతులు పోగొడుతుంటారు. వాళ్ళు సినిమాలు చేసినా, చేయకపోయినా ఫిజిక్ మాత్రం అలాగే మెయింటైన్ చేసి ఆశ్చర్యపరుస్తుంటారు. ఆ కోవకే చెందుతుంది హీరోయిన్ శ్రియశరన్. ఆ భామ గురించి తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేదు. దాదాపు ఇరవై ఏళ్లుగా ఇండస్ట్రీలో కొనసాగుతోంది. ఇక కెరీర్ లో సౌత్ ఇండియన్ స్టార్ హీరోలందరి సరసన నటించిన శ్రియ.. హిట్స్ ఫ్లాప్స్ అన్ని చూసి స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. అలాగే స్టార్ హీరోయిన్ తన గ్లామర్ తో దాదాపు ఓ దశాబ్దంపాటు ఇండస్ట్రీని ఓ ఊపు ఊపేసింది చెప్పవచ్చు. మెగాస్టార్, మహేష్ బాబు, ఎన్టీఆర్, ప్రభాస్, బాలకృష్ణ ఇలా అందరితో సినిమాలు చేసిన శ్రియ.. కొంతకాలంగా సినిమాలలో పెద్దగా కనిపించడం లేదు. హీరోయిన్ గా కాకుండా సైడ్ క్యారెక్టర్స్ లో నటిస్తోంది. శ్రియ చివరిసారిగా ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో రామరాజు తల్లిగా కనిపించింది. ఆ తర్వాత భర్తతో కలిసి ఫ్యామిలీ టైం ఎంజాయ్ చేస్తోంది.



రియాలిటీ షో లపై ప్రస్తుతం ప్రజలకు ఎంతో మక్కువ కలుగుతున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రజా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ ద్వారా ప్రస్తుత పరిస్థితులను ఆధారంగా ఒక రియాలిటీ షో ప్రారంభం చేయనుంది. ఇప్పటికీ దేశంలోని పలు ప్రాంతాల నుండి పలు భాషల్లో రియాలిటీ షోలు ఉండగా అవి అన్ని ఎంతోకొంత సినీ సెలెబ్రిటీలను, అలాగే ఇతర రంగాలలో ప్రముఖులను షోలో బాగంగా చేసుకుని ముందుకు వెళ్తున్నాయి. కాని దేశంలోనే తొలిసారిగా కేవలం సామాన్యులు మాత్రమే తమ గేమ్ లో ఉండేవిధంగా ది లక్ అనే రియాలిటీ షో ఉండబోతుంది అని ఈ షో నిర్వాహక బృందం వారు తెలిపారు. కాగా నేడు మీడియా సమక్షంలో ప్రజా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బృందం "ది లక్" పోస్టర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ షోను ఒక పెద్ద సెలబ్రిటీ హోస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నా మని, యూట్యూబ్ ఒక ప్రముఖ ఓటిటి ప్లాట్ఫా రం పై స్ట్రీమ్ కానుందని తెలిపారు. ఈ సంద ర్భంగా ప్రజా ఆర్ట్స్ బృందం ఈ గేమ్ షోకు సంబంధించిన కొన్ని అంశాలను మీడియాతో పంచుకున్నారు.

"ది లక్" ముఖ్యాంశాలు :

స్థైర్యం, వ్యూహం, ఓర్పు ఆధారంగా ఉండే సులభమైన సవాళ్లు.

ప్రత్యేక ప్రతిభ అవసరం లేదు  కేవలం కృషి, దృష్టి, కొంచెం అదృష్టం.

ప్రతి విజేతకు రూ. 10 లక్షల బహుమతి.

విశ్వసనీయ సబ్స్క్రైబర్లలో నుంచి యాదృచ్ఛికంగా ఎంపిక.

జీరో రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తిగా ఉచితంగా పాల్గొనవచ్చు.

నూతనత, వినూత్నతతో యువతను ఆకట్టుకునే కంటెంట్‌ను సృష్టించడంలో పేరుపొందిన ప్రజా ఆర్ట్స్ నిర్మించింది.

ఎందుకు "ది లక్"?

ఇది కొత్త తరహా రియాలిటీ వినోదం పట్టుదల, సహనం, అవకాశా లను పరీక్షించే వేదిక.

ఇది కీర్తి గురించి కాదు... నిలబడి, నిలిచిపడి, గెలవడానికి దారిని చూపించే వేదిక.

ఈ షోకి సంబంధించిన ఇతర వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని బృందం తెలిపారు. అంతేకాక ఈ షోలో పార్టిసిపేట్ చేసిన ప్రతి ఒక్కరికి ఖచ్చితమైన ఒక గిఫ్ట్ ఉంటుందని తెలిపారు.






సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 12 2025


అతిలోక సుందరి కూతురుగా జన్నత్ సినిమాతో బాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది జాన్వీ కపూర్. తోలి సినిమాతో హిట్ అందుకున్న జాన్వీ ఇటీవల దేవర సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చి బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకుంది. తాజాగా ఈ క్యూట్ బేబీ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా కొన్ని ఫోటోలను అభిమానులతో పంచుకుంది. తళుకుతళుక్కుమని మెరుస్తూ రెడ్ డ్రెస్ లో హొయలు పోతుంది జాన్వీ. అద్దం లా మెరిస్తున్న అమ్మడి డ్రెస్ లో అమాయకత్వపు చూపుతో కుర్రకారును కట్టిపడేస్తుంది జాన్వీ. జాన్వీ కపూర్.. శ్రీదేవి కుమార్తె అని తెలిసిందే. ‘ధడక్’ అనే సినిమాతో హిందీ చిత్ర సీమకు పరిచయమైంది. ఆ సినిమా హిట్ తర్వాత జాన్వీ పలు బాలీవుడ్ చిత్రాల్లో నటిస్తూ బిజీ అయ్యింది. జాన్వీ తన తల్లి శ్రీదేవిని పోలిన లుక్స్‌తో అభిమానులకు కనులవిందు చేస్తోంది.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 12 2025




టాలీవుడ్ హీరోయిన్ నివేదా థామస్ చైల్డ్ అర్టిస్ట్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ఇక తెలుగులో నాని హీరోగా వచ్చిన జెంటిల్‌మ్యాన్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ తర్వాత జై లవ కుశ, నిన్ను కోరి, బ్రోచేవారెవరు, జూలియట్ లవర్ ఆఫ్ ఇడియట్, వకీల్ సాబ్, శాకిని డాకిని వంటి హిట్ చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంది. ఇటీవల ఓ సినిమా కోసం బొద్దుగా మారిన నివేదా థామస్.. రీసెంట్‌గా కొంచెం స్లిమ్ అయ్యింది. ఆ ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే తాజాగా నివేదా థామస్ సోషల్ మీడియాలో ఓనం సందర్భంగా దిగిన కొన్ని ఫొటోలను షేర్ చేసింది. ఇక ఈ ఫొటోల్లో ఓనం స్పెషల్ చీరకట్టులో నివేదా థామస్ ఎంతో చూడముచ్చటగా ఉంది. క్రీమ్ కలర్ సారీలో అచ్చమైన తెలుగు అమ్మాయిలా ఉన్న నివేదా థామస్ లుక్‌కి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. లుకింగ్ ఆసమ్, సో ప్రెట్టీ, క్యూట్, లవ్లీ, బ్యూటిఫుల్ అంటూ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. నివేదా థామస్ షేర్ చేసిన ఈ ఫొటోలు.. ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 12 2025





పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్, శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్లపై పద్మజ కొణిదెల, జయలక్ష్మి అడపాక నిర్మించిన చిత్రం 'కమిటీ కుర్రోళ్లు'. నటిగా, నిర్మాతగా నిహారిక కొణిదెల ఈ చిత్రంతో అవార్డులు, రివార్డులు అందుకుంటూనే ఉన్నారు. థియేటర్లో కమర్షియల్‌గా మంచి విజయాన్ని సాధించింది. రూ.9 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ మూవీ థియేట్రికల్‌గా రూ.18.5 కోట్లు వసూళ్లను రాబడితే, నాన్ థియేట్రికల్‌గా రూ.6 కోట్లు బిజినెస్ జరిగింది. మొత్తంగా సినిమా రూ.24.5 కోట్ల వసూళ్లను సాధించిన ఈ చిత్రం ఇప్పుడు అనేక వేదికలపై అవార్డుల్ని కొల్లగొట్టేస్తోంది. జాతీయ, రాష్ట్ర స్థాయిలో 'కమిటీ కుర్రోళ్లు' మూవీకి మంచి గుర్తింపు లభించింది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గద్దర్ అవార్డుల్లో 'కమిటీ కుర్రోళ్లు' సత్తా చాటుకుంది. 'కమిటీ కుర్రోళ్ళు' చిత్రానికి జాతీయ సమైక్యత, మత సామరస్యం, అణగారిన వర్గాల సామాజిక అభ్యున్నతిపై తీసిన ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా, దర్శకుడు యధు వంశీకి ఉత్తమ తొలి దర్శకుడిగా అవార్డులు సాధించిన సంగతి తెలిసిందే. రీసెంట్‌గా గామా అవార్డుల్లోనూ 'కమిటీ కుర్రోళ్లు' సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ డైరెక్టర్‌గా యదు వంశీకి గామా అవార్డులు వచ్చాయి.

ఇక ఇప్పుడు సైమా 2025 వేడుకల్లోనూ 'కమిటీ కుర్రోళ్లు' సత్తా చాటింది. బెస్ట్ డెబ్యూ ప్రొడ్యూసర్‌గా నిహారిక కొణిదెలకు, బెస్ట్ డెబ్యూ యాక్టర్ గా సందీప్ సరోజ్ కి సైమా అవార్డు వచ్చింది. దీంతో ఈ చిత్రం మరోసారి వార్తల్లో నిలిచింది. నిర్మాతగా తొలి ఫీచర్ ఫిల్మ్‌తోనే నిహారిక టాలీవుడ్‌లో ఓ హిస్టరీని క్రియేట్ చేసినట్టు అయింది. ఈ మూవీకి యదు వంశీ డైరెక్టర్‌గా, ఎదురురోలు రాజు సినిమాటోగ్రఫర్‌గా, అనుదీప్ దేవ్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పని చేశారు. ఈ సినిమాకు మన్యం రమేష్ ప్రొడక్షన్ వ్యవహారాల్ని చూసుకున్నారు. ఈ చిత్రం ఆగస్టు 9, 2024న విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 12 2025


వార్త చూసి షాక్ అవుతున్నారా? ఎందుకంటే ఆ వార్త అలాంటిది మరి. రాస్తున్న నాకే ఇదెక్కడి మాస్‌రా మామ అనిపించింది. ఇక చదువుతున్న మీకు కనీసం ఇది నిజంగానే మాస్‌రా అనిపించాలి కదా. సో అసలు కథలోకి వెళ్తే.. అప్పటి తరం నుంచి.. నేటి తరం వరకు అందరికీ ఆయన సుపరిచితమే. ఇక ఆయన లెగసీని చెక్కు చెదరకుండా కాపాడుకుంటూ వస్తున్నాడు నాగార్జున. తండ్రికి తగ్గ తనయుడిగా తిరుగులేని క్రేజ్ సంపాదించుకున్నాడు. అసలు నాగార్జున అంటే ఇప్పటి తరానికి సోగ్గాడే చిన్ని నాయనా, బంగార్రాజు, నా సామిరంగా వంటి సినిమాలు గుర్తుకొస్తున్నాయి కానీ.. ఒకప్పుడు నాగార్జున అంటేనే సంచలనం. తన కో స్టార్స్ చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరికొత్త రికార్డులు సృష్టిస్తుంటే.. కింగ్ నాగార్జున మాత్రం గట్టి కంబ్యాక్ కోసం కష్టపడుతున్నారు. 2022లో వచ్చిన బంగార్రాజు తర్వాత నాగ్ పెద్దగా హిట్ చూడలేదు. బ్రహ్మాస్త్ర హిట్ అయినప్పటికీ అది రణబీర్, అమితాబ్ బచ్చన్ ఖాతాలోకి చేరిపోయింది. ఆ తర్వాత వచ్చిన ది గోస్ట్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టగా.. నా సామి రంగా పర్లేదనిపంచింది. కింగ్ హీరోగా కాస్త బ్రేక్ ఇచ్చి.. సపోర్టింగ్ అండ్ స్పెషల్ రోల్స్‌కు షిఫ్టయ్యారు.

నాగార్జున ఇటీవలే ధనుష్ 'కుబేర'తో ప్రేక్షకుల్ని అలరించారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ'తో థియేటర్లలో సందడి చేస్తున్నారు. ఈ సినిమాలో నాగ్ విలన్‌గా నటించారు. అయితే కింగ్ కొత్త సినిమా విషయంలో మాత్రం క్లారిటీ రావడం లేదు. కానీ ఇప్పటికే నాగ్ కొత్త సినిమాపై గట్టిగా కసరత్తులు చేస్తున్నారు. ఈసారి ఆయన తమిళ దర్శకుడితో మైల్‌స్టోన్ మూవీ చేయబోతున్నట్టుగా తెలుస్తోంది. 'రా.కార్తీక్' దర్శకత్వంలో నాగార్జున సినిమా చేయబోతున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను 'కింగ్ 100' వర్కింగ్ టైటిల్‌తో మొదలు పెట్టబోతున్నారు.

లేటెస్ట్ అప్‌డేట్ ప్రకారం.. ఈ చిత్రాన్ని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 29న ప్రకటించనున్నట్లు సమాచారం. దీనికోసం ఇప్పటికే ఓ లుక్‌ను కూడా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అన్నపూర్ణ స్టూడియోను ప్రారంభించి 50 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను నాగ్ తమ సంస్థలోనే స్వయంగా నిర్మించనున్నారట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలుకానుందని సమాచారం. మరి ఈసారి కింగ్ ఎలాంటి సబ్జెక్ట్‌తో వస్తారో చూడాలి.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





అనన్య పాండే భారతీయ సినీ నటి, మోడల్. ఆమె నటుడు చంకీ పాండే కుమార్తె. పునిత్ మల్హోత్రా దర్శకత్వం వహించిన 2019 టీన్ డ్రామా స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 ద్వారా అనన్య బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. విజయ్ దేవరకొండ ఫైటర్ సినిమాలో 'అనన్య పాండే' తెలుగు సినిమా రంగంలో అడుగుపెట్టింది. అనన్య పాండే.. ఈ పేరుకు ప్రత్యేక పరిచయం అవసరం లేదు.. అలా అవసరం లేకుండా ఉండేలా ఎప్పుడు సోషల్ మీడియాలో రచ్చ చేస్తుంటుంది ఈ బ్యూటీ.. తెలుగులో లీగర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైనా అనన్య ఆ సినిమా ఫ్లాప్ అవ్వడంతో ఇటువైపుకు రావడమే మానేసింది. ఇకపోతే ఈ నటికి నటనే రాదు అని టాలీవుడ్, బాలీవుడ్ ప్రేక్షకులు తేల్చి పడేసారు.. ఏదో స్టార్ కిడ్ కాబట్టి ఇంకా అప్పుడప్పుడు కనిపిస్తుంది కానీ లేకపోతే ఈ నటికి అంత సీన్ లేదంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తుంటారు.. అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది. అనన్య తన కెరీర్‌లో పతి పత్నీ ఔర్ వో, లైగర్, డ్రీమ్ గర్ల్ 2 వంటి చిత్రాల్లో నటించింది. బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే టాలీవుడ్ ప్రేక్షకులకు కూడా సుపరిచితురాలే. ఈ ముద్దుగుమ్మ 1998 అక్టోబర్ 30న ముంబైలో జన్మించింది. ఆమె తండ్రి చంకీ పాండే కూడా బాలీవుడ్‌లో ప్రముఖ నటుడు, తల్లి భావనా పాండే ఒక కాస్ట్యూమ్ డిజైనర్. అనన్య 2019లో "స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2" చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాలో ఆమె నటనకు ఫిల్మ్‌ఫేర్ అవార్డు ఫర్ బెస్ట్ ఫీమేల్ డెబ్యూ కూడా లభించింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిన్నది.

నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
శుక్రవారం సెప్టెంబర్ 12 2025


RX100 మూవీ హీరోయిన్ మరోసారి తన పరువాలు చూపిస్తూ సోషల్ మీడియాలో కుర్రవాళ్ల చూపులకు వల విసురుతోంది. ఫస్ట్ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన ఈముద్దుగుమ్మ తర్వాత చతికిలపడింది. నెగిటివ్ షేడ్ ఉన్న పాత్రతో కుర్రాళ్ల హృదయాల్ని గెలుచుకున్న ఈ అమ్మడు ఇప్పుడు తన క్లీవేజ్ పార్ట్ చూపిస్తూ కుర్రాళ్ల హార్ట్ బ్లాస్టర్ చేస్తోంది. పాయల్ రాజ్‌పూజ్‌కి టాలీవుడ్‌లో అవకాశాలు వచ్చినప్పటికి సక్సెస్ మాత్రం దరిదాపుల్లోకి కూడా రావడం లేదు. అందుకే సోషల్ మీడియాని అడ్డాగా మార్చుకొని అందాలను ఎర వేస్తోంది. తన హాట్ హాట్ సొగసులు చూపిస్తూ ఫోటోలకు బోల్డ్ లుక్స్‌తో పోజులిచ్చింది. రీసెంట్‌గా ఐరన్ చేస్తున్నట్లు బిల్డప్ ఇస్తూ బ్యూటిఫుల్ స్మైల్, కలర్‌ఫుల్ డ్రెస్సులో అదరగొట్టింది. హీరోయిన్‌కి ఉండాల్సిన అన్నీ క్వాలిటీస్ ఉన్నప్పటికి ఫస్ట్ సినిమాలో నెగిటివ్ షేడ్ ఉన్న పాత్ర చేయడం వల్లే ఏమో ఆమెను అలాంటి పాత్రలకే పరిమితం చేశారు డైరెక్టర్లు. ఇక కుర్రవాళ్లు కూడా ఆమెను అలాగే అందాలు ఆరబోసే పాత్రల్లో కనిపిస్తేనే చూడాలని ముచ్చటపడుతున్నారు. అసలు పాయల్ ఇక టాలీవుడ్‌లో కనుమరుగైనట్టేనా? అని అంతా అనుకుంటున్నారు. టాలీవుడ్‌లో పాయల్‌కి ఇప్పుడు ఎక్కువగా అవకాశాలు రావడం లేదు. మంగళవారం ఓ మోస్తరుగా హిట్ అయినా కూడా పాయల్‌కి మాత్రం కలిసి రాలేదు. పాయల్ నటన బాగానే ఉందని ప్రశంసలు వచ్చినా.. ఆఫర్లు మాత్రం అంతగా రాలేదు. ఇక మంగళవారం సీక్వెల్ అనౌన్స్ చేసినా కూడా అందులో పాయల్ కనిపించే ఛాన్స్ లేదని క్లారిటీ వచ్చింది. అజయ్ భూపతి వేరే హీరోయిన్‌ను తీసుకుంటున్నాడని సమాచారం. ఇక పాయల్ రాజ్‌పుత్ కెరీర్‌లో ఆర్ఎక్స్ 100 తప్పా మరేతర చిత్రాలు వర్కౌట్ కాకపోవడం, అది మినహా ఒక్క హిట్ లేకపోవడంతో కెరీర్ డౌన్ ఫాల్ అయింది. ఎప్పుడూ అందాల ప్రదర్శన, ఏదో ఒక సినిమా చేసేయడం, కథలు, పాత్రల్ని పట్టించుకోకుండా సినిమాల్ని చేయడంతో ఇలా కెరీర్ ముగిసే దశకు వచ్చినట్టు అనిపిస్తుంది. ఇప్పుడు పాయల్ చేతిలో ఏ క్రేజీ ప్రాజెక్ట్ లేదు. మంగళవారం వచ్చి ఉండకపోతే పాయల్ కెరీర్ ఆల్రెడీ క్లోజ్ అయ్యేదేమో అనేట్టుగా ఉంది. మంగళవారం సినిమాతో అంతో ఇంతో ట్రెండ్‌లోకి వచ్చి పాయల్. మళ్లీ పాయల్‌కు ఎప్పుడు బ్రేక్ వస్తుందో చూడాలి.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

# చిత్ర

శుక్రవారం సెప్టెంబర్ 12 2025




సంయుక్త మీనన్.. తెలుగులో గోల్డెన్ బ్యూటీగా క్రేజ్ సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ వయ్యారి.. ఫస్ట్ మూవీతోనే సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత తెలుగులో సార్, విరూపాక్ష చిత్రాల్లో నటించి మెప్పించింది. సంయుక్త మీనన్.. తెలుగులో గోల్డెన్ బ్యూటీగా క్రేజ్ సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్ నటించిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ వయ్యారి.. ఫస్ట్ మూవీతోనే సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత తెలుగులో సార్, విరూపాక్ష చిత్రాల్లో నటించి మెప్పించింది. అందం, అభినయంతో అందరి దృష్టిని తనవైపు తిప్పుకున్న ఈ వయ్యారి.. మొదటి సినిమాతోనే అందరిని కట్టిపడేసింది. తెలుగులో ఆమె నటించిన సినిమాలన్నీ సూపర్ హిట్స్ అయ్యాయి. కానీ ఈ బ్యూటీకి మాత్రం ఇప్పటికీ అంతగా అవకాశాలు రావడం లేదు. కేవలం చేతిలో ఒక్క సినిమాతోనే నెట్టుకోస్తుంది. నిఖిల్ సిద్ధార్థ్ నటిస్తున్న స్వయంభు చిత్రంలో నటిస్తుంది. ఇందులో నభా నటేశ్ సైతం కథానాయికగా నటిస్తుంది. ఈ సినిమా కాకుండా సంయుక్త చేతిలో మరో సినిమా లేదు. అలాగే ఈ బ్యూటీకి మరిన్ని ఆఫర్స్ కూడా రావడం లేదు. దీంతో ఇప్పుడు ఈ అమ్మడు ఇండస్ట్రీలో సైలెంట్ అయ్యింది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర






అందంలో అప్సరస ఆమె.. నటనలోనూ ప్రేక్షకులను మెప్పించింది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చింది. తక్కువ సమయంలోనే స్టార్‌గా మారింది. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె మరెవరో కాదు హాట్ బ్యూటీ నిధి అగర్వాల్. మున్నా మైఖేల్ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. మిస్టర్ మజ్ను, ఆ తర్వాత ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. కానీ ఈ సినిమాలో తన అందంతో ఆకట్టుకుంది. సవ్యసాచి, మిస్టర్ మజ్ను, ఇస్మార్ట్ శంకర్, హీరో సినిమాలు చేసింది. కానీ ఈ సినిమాల్లో ఒక ఒక్క సినిమా ఆ హిట్ అయ్యింది. మొత్తంగా ఈ చిన్నది 9 సినిమాలు చేసింది. వాటిలో ఒకే ఒక్క హిట్ అందుకుంది. ఇటీవలే పవన్ కళ్యాణ్ నటించిన హరిహరవీరమల్లు సినిమాలో నటించింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదు. నిధి అగర్వాల్ ఈ సినిమా హిట్ పై ఆశలు పెట్టుకుంది. కానీ హరిహర వీరమల్లు సినిమా కూడా నిరాశపరిచింది. ఇక ఇప్పుడు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజా సాబ్ సినిమాలోనూ ఈ చిన్నది హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రభాస్ సినిమా నిధి అగర్వాల్ కు హిట్ ఇస్తుందేమో చూడాలి. సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మ తన అందంతో కుర్రకారుని కవ్విస్తుంది. తాజాగా నిధి వదిలిన ఫోటోలు నెట్టింట రచ్చ రచ్చ చేస్తున్నాయి. ఈ ఫోటోల పై కుర్రాళ్ళు క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. నిధి ఈ ఫోటోల్లో ఎంతో అందంగా కనిపిస్తూ ఆకట్టుకుంది.

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం సెప్టెంబర్ 12 2025


అందాల ముద్దుగుమ్మ హెబ్బా పటేల్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. కుమారి 21F సినిమాతో ఈ చిన్నది మంచి ఫేమ్ సంపాదించుకుంది. తర్వాత పలు సినిమాల్లో నటించింది. అయినప్పటికీ ఈ అమ్మడుకు అదృష్టం కలిసి రాలేదనే చెప్పాలి. స్టార్ హీరోయిన్ రేంజ్‌లో అభిమానులను ఆకట్టుకోలేకపోయింది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది బ్యూటీ హెబ్బా పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. అందం, అభినయం ఈముద్దుగుమ్మ సొంతం. తన అందంతో ఎప్పుడూ కుర్రకారు మనసు దోచుకునే ఈ చిన్నది, తాజగా డిఫరెంట్ లుక్‌లో దర్శనం ఇచ్చింది. టాలీవుడ్ గ్లామర్ బ్యూటీ హెబ్బా పటేల్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలా ఎలా అనే సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ బ్యూటీ మొదటి సినిమాతోనే తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. తన అందంతో ప్రతి ఒక్కరి మనసు దోచేసింది. తర్వాత కుమారి 21 ఎఫ్ సినిమాతో ఎంట్రీ ఇచ్చి కుర్రకారుకు నిద్రలేకుండా చేసింది. అంతే కాకుండా యూత్ కలల రాణిగా మారిపోయింది ఈ బ్యూటీ. అంతలా తన అందంతో మాయచేసింది. ఇక ఈ మూవీ తర్వాత హెబ్బాకు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. నాన్న నేను నా బాయ్ ఫ్రెండ్స్, ఎక్కడికి పోతావు చిన్నవాడా, ఈడో రకం, వాడో రకం, ఏంజిల్,24 కిస్సెస్, మిస్టర్ వంటి చాలా సినిమాల్లో నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. కానీ ఈ సినిమాలు ఈ బ్యూటీకి అంత హైప్ ఇవ్వలేకపో యాయి. తర్వా త నటించిన ఓదెల రైల్వేస్టేషన్ సినిమాతో మరోసారి తెలుగు అభిమానుల మనసు గెలుచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఈ మూవీలో ఈ అమ్మడు నటనకు అందరూ ఫిదా అయిపోయారు. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజా తన ఇన్ స్టాలో లేటెస్ట్ ఫొటోస్ షేర్ చేసింది. అందులో సింపుల్ లుక్‌లో చాలా క్యూట్‌గా ఉంది. ప్రస్తుతం ఈ ఫొటోస్ సో షల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా సైమా అవార్డ్స్‌లో పాల్గొన్న హెబ్బా బ్లాక్ డ్రస్‌లో అందాలను ఆరబోస్తూ కుర్రకారు మదిని దోచుకుంది. ప్రస్తుతం ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
# చిత్ర





యంగ్ హీరోయిన్ కృతి శెట్టి తెలుగు ప్రేక్షకుల్లో తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. మొదటి సినిమాతోనే టాలీవుడ్ లో సెన్సేషన్ గానూ మారింది. అతి తక్కువ వయస్సుల్లోనే రూ.100 కోట్లు కలెక్ట్ చేసిన హీరోయిన్‌గా కృతి శెట్టి రికార్డు క్రియేట్ చేసింది. అంతే కాకుండా ఈ ముద్దుగుమ్మ వరుసపెట్టి సినిమాలు చేస్తూ వచ్చింది. హ్యాట్రిక్ హిట్ కొట్టి తన సత్తా చాటింది. ఉప్పెన, బంగార్రాజు, శ్యాం సింగారాయ్ చిత్రాలతో చక్కటి సక్సెస్‌ను అందుకుంది. రూపసౌందర్యంతో పాటు టాలెంట్‌ను జతకలిపి కొద్ది రోజుల పాటు ఇండస్ట్రీలో తన హవాను కొనసాగించింది. కానీ తర్వాత మాత్రం ఈ ముద్దుగుమ్మకు ఉన్నట్టుండి బ్యాడ్ టైమ్ స్టార్ అయ్యింది. వరుసగా రెండు డిజాస్టర్లు పడ్డాయి. ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, కస్టడీ, మనమే వంటి చిత్రాలు వరుసగా బెడిసి కొట్టాయి. ఆశించిన మేర ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. దీంతో టాలీవుడ్‌ను వదిలి ఈ ముద్దుగుమ్మ కోలీవుడ్ లో అడుగుపెట్టింది. అక్కడ తన లక్‌ను పరీక్షించుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఈ మేరకు తన కెరీర్ ప్రారంభం నుంచి కొన్ని మంచి సినిమాలు, హిట్లు ఉండటంతో తమిళంలో మాత్రం మంచి అవకాశాలే అందుతున్నాయి. చివరిగా మలయాళ చిత్రం ఏఆర్ఎంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ కృతి శెట్టికి మాత్రం ఈ మూవీ పెద్దగా ఉపయోగపడలేదు. మళ్లీ తన కెరీర్ దారిలో పడేందుకు దోహదపడలేదు. ఇంకొన్నాళ్లు ఈ ముద్దుగుమ్మ కెరీర్ ఇలానే సాగితే... ఆమె సర్దుకోవాల్సిందేనని అంటున్నారు. ఈలోగానే కృతి శెట్టి ఏదోక ప్లాన్ తో గట్టేక్కాలని, మళ్లీ బిగ్ స్క్రీన్ పై అభిమానులను అలరించాలని ఆశిస్తున్నారు. ఈక్రమంలోనే బేబమ్మ తన కెరీర్ ను గాడీలో పెట్టేందుకు ఓ నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇంతకీ ఏంటంటే.. కృతి శెట్టి రూటు మార్చి హీరోయిన్ గానే కాకుండా స్పెషల్ అపీయరెన్స్ తోనూ బిగ్ స్క్రీన్ పై ఆకట్టుకోబోతుందని అంటున్నారు. బాలీవుడ్ లో మంట పెట్టేసిన బాలయ్య.. 50 ఏళ్ళ కెరీర్ లో మొదటిసారి ఇలా ఈ మేరకు బేబమ్మ బాలీవుడ్ లోని ఓ చిత్రంలో స్పెషల్ పెర్ఫామెన్స్ కు సిద్ధమైందని అంటున్నారు. అయితే ఇంకా ఈ యంగ్ హీరోయిన్ కు ఇప్పుడే స్పెషల్ సాంగ్స్ ల్లో నటించాల్సి రావడం ఆశ్చర్యంగా మారింది. అయితే స్పెషల్ సాంగ్స్ లతో సీనియర్ హీరోయిన్లు సెకండ్ ఇన్నింగ్స్ ను జోరుగా నడిపిస్తున్న విషయం తెలిసిందే.

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

# చిత్ర















నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



ఆషికా రంగనాథ్